## రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.



అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం

మరిన్ని వివరాలకు సంప్రదించగలరు
8125972476

క్విక్ టుడే



quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY. 8125972476 | మల్కాజిగిరి | సంపుటి : 2 సంచిక : 74 | ఆదివారం 24 నవంబర్ 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8




### ప్రపంచంలో అత్యంత ధనవంతుడిగా ఎలాన్‌మస్క్

334.3 బిలియన్ డాలర్ల నికర సంపదతో రికార్డు

7

# మహా విజయం

### మహారాష్ట్రలో మహాయుతి కూటమిదే అధికారం

### జార్ఖండ్‌లో మళ్లీ సత్తా చాటిన ఇండియా కూటమి

### జార్ఖండ్‌లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారు

### రెండు రాష్ట్రాల్లోనూ అధికారం యథాతథం





**న్యూఢిల్లీ, నవంబర్23:** మహారాష్ట్ర, ఝార్ఖండ్ శాసనసభల ఎన్నికల ఫలితాలు శనివారం వెల్లడయ్యాయి. మహారాష్ట్రలో అధికార మహాయుతి కూటమి అఖండ విజయం సాధించింది. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి కనీస పోటీ ఇవ్వలేకపోయింది. అటు ఝార్ఖండ్‌లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు భిన్నంగా జేఎంఎం కూటమి జోరు ప్రదర్శించింది. ఈ క్రమంలో ఈ రెండు పార్టీలు మరోమారు ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం ఖాయమైంది. మహారాష్ట్రలోని నాగ్‌పుర్ సౌత్ వెస్ట్‌లో భాజపా అభ్యర్థి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఆధిక్యంలో ఉన్నారు. బారామతిలో ఎన్సీపీ అభ్యర్థి అజిత్ పవార్ ముందంజలో కొనసాగుతున్నారు. వర్లీలో శివసేన (యూబీటీ) అభ్యర్థి ఆదిత్య ఠాక్రే ఆధిక్యంలో ఉన్నారు. కోప్రిలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే ముందంజలో కొనసాగుతున్నారు. ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల సరళి ప్రకారం.. మహారాష్ట్రలో మహాయుతి కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సీట్లను దక్కించుకుని భారీ మెజార్టీ దిశగా సాగుతోంది. ప్రస్తుతం ఈ కూటమి 153 స్థానాల్లో గెలిచి, మరో 75 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. అటు ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమి 30 స్థానాల్లో విజయం సాధించి,

మిగతా 2లో..



## అదానీకి యూఎస్ సెక్యూరిటీ ఎక్స్ఛేంజ్ కమిషన్ సమన్లు

### లంచం ఆరోపణలపై వైఖరిని స్పష్టంచేయాలని కోరిన కమిషన్

**న్యూఢిల్లీ, నవంబర్23:** అదానీ గ్రూప్ వ్యవస్థాపకుడు గౌతమ్ అదానీతో పాటు ఆయన మేనల్లుడు సాగర్‌కు యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ సమన్లు జారీ చేసింది. సోలార్ ఎనర్జీ కాంట్రాక్టులను పొందేందుకు 265 మిలియన్ డాలర్ల (రూ. 2,200 కోట్లు) లంచం ఇచ్చారన్న ఆరోపణలపై తమ వైఖరిని స్పష్టం చేయాలని కమిషన్ కోరింది. అహ్మదాబాద్‌లోని అదానీ శాంతివన్ ఫామ్ నివాసానికి, అలాగే మేనల్లుడు సాగర్ బోడక్‌దేవ్ నివాసానికి సమన్లు పంపింది. ఈ నెల 21న న్యూయార్క్ ఈస్టర్న్ కోర్టు నుంచి నోటీసులు పంపింది. సమన్లు అందుకున్న 21 రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని చెప్పింది. అదానీ గ్రూప్ వ్యవస్థాపకుడు, చైర్మన్ గౌతమ్ అదానీ అమెరికన్

మిగతా 2లో..



### అది ఫార్మాసిటీ కాదు..

## ఇండస్ట్రియల్ పార్క్

### కొడంగల్ ప్రజలను ఇబ్బంది పెట్టను

### వామపక్ష నేతలతో సీఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

### కమ్యూనిస్టు పార్టీల నేతలతో సచివాలయంలో భేటీ

**హైదరాబాద్, నవంబర్23 (క్విక్ టుడే న్యూస్):** లగచర్ల ఘటన నేపథ్యంలో కమ్యూనిస్టు పార్టీల నేతలు సీఎం రేవంత్ రెడ్డితో సచివాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లగచర్లలో తాము పర్యటించి పరిశీలించిన విషయాలను సీఎం దృష్టికి తీసుకునివెళ్లారు. అక్కడ రెండు పంటలు పండే భూములు ఉన్నాయని సీఎంకు చెప్పారు. రైతులను ఇబ్బంది పెట్టవద్దని అన్నారు. రైతుల తరఫున వినతిపత్రాన్ని

మిగతా 2లో..



### వయనాడ్‌లో ప్రియాంక గెలుపు

తొలిసారి లోక్‌సభలో అడుగుపెడుతున్న చెల్లి

అన్న రాహుల్ మెజార్టీని దాటేసి రికార్డ్

ప్రియాంకాగాంధీ గెలుపుపై సీఎం రేవంత్ హర్షం

2

## రైతుల కోసం పోరాటడితే జైలు శిక్ష

### పట్నం నరేందర్ రెడ్డికి కేటీఆర్ పరామర్శ

### రేవంత్ తప్పులను ప్రజలు లెక్కిస్తున్నారని వ్యాఖ్య



**హైదరాబాద్, నవంబర్23 (క్విక్ టుడే న్యూస్):** బలహీనవర్గాల రైతుల తరఫున పోరాటం చేసిన పాపానికి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి జైల్లో గడపాల్సి వస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. చర్లపల్లి జైలులో ఉన్న నరేందర్‌రెడ్డితో

మిగతా 2లో..

### హైదరాబాద్ తాగునీటి

## అవసరాలపై దృష్టి

### కార్యాచరణ రూపొందించాలని ఆదేశం

### అధికారులతో సమీక్షించిన సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, నవంబర్23 (క్విక్ టుడే న్యూస్):** హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం 20 టీఎంసీ ల గోదావరి జలాల తరలింపు పైన ముఖ్యమంత్రి సమీక్షించారు.. తన నివాసంలో జలమండలి, ఇరిగేషన్ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. కొండపోచమ్మ, మల్లన్న సాగర్ ప్రాజెక్టుల నుంచి నీటి

మిగతా 2లో..

## కర్ణాటకలో కాంగ్రెస్ జోష్

### మూడు ఉప ఎన్నికల్లో ఘన విజయం

ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన సీఎం సిద్దరామయ్య



3



## హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ జోరు

### అక్టోబర్‌లో 20 శాతం పెరిగిన రిజిస్ట్రేషన్లు

**హైదరాబాద్, నవంబర్23 (క్విక్ టుడే న్యూస్):** హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటుంది. గడచిన ఆరు నెలల్లో దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో హైదరాబాద్ స్థిరాస్తి మార్కెట్ బలమైన వృద్ధిని

మిగతా 2లో..

## మరిన్ని ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రిన్సిపల్ సెక్రెటరీ



**హైదరాబాద్, నవంబర్23 (క్విక్ టుడే న్యూస్):** యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా.. మరో 26 నియోజకవర్గాలకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు మంజూరు

మిగతా 2లో..

## అధునాతన సాగుపై అవగాహన

### ఈనెల 30న మహబూబ్‌నగర్‌లో రైతు సదస్సు

సదస్సులో కొత్త వంగడాలు, ఆయిల్ ఫామ్ కంపెనీల ఆవిష్కరణలు

వ్యవసాయ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష



హైదరాబాద్, నవంబర్23 (క్విక్ టుడే న్యూస్): తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఈనెల 30న మహబూబ్ నగర్ లో రైతు సదస్సును ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సదస్సులో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులు అంతా పాల్గొనేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఒక సభలా కాకుండా రైతులకు అవగాహన కల్పించే సదస్సులా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సదస్సులో వ్యవసాయంలో వచ్చిన అధునాతన సాగు పద్ధతులకు

మిగతా 2లో..

## ఫలించిన బీజేపీ వ్యూహాలు

### ఓబీసీ ఓట్ల సమీకరణలో విజయం

మహిళలను ఆకట్టుకోవడంలోనూ పైచేయి

మహాయతి విజయంలో కీలకం



3

## కేటీఆర్‌పై క్రిమినల్ పిటిషన్

### అమృత్ టెండర్లపై తప్పుడు ఆరోపణలపై సృజన్ రెడ్డి

**హైదరాబాద్, నవంబర్23 (క్విక్ టుడే న్యూస్):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై హైదరాబాద్ నాంపల్లి స్పెషల్ కోర్టులో క్రిమినల్ పిటిషన్ దాఖలైంది. కేటీఆర్‌పై వ్యాపారవేత్త సూదిని సృజన్ రెడ్డి క్రిమినల్ పిటిషన్ ÷ల్ చేశారు. అమృత్ టెండర్లపై నిరాధారమైన ఆరోపణలు చేస్తుండడంతో తాను కోర్టుకెక్కినట్లు సృజన్ రెడ్డి తెలిపారు. అమృత్ టెండర్ల విషయంలో ప్రజలను తప్పుదారి పట్టించేలా ఎమ్మెల్యే కేటీఆర్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ సృజన్ రెడ్డి పిటిషన్

మిగతా 2లో..

## డిసెంబర్ 8నుంచి అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

హైదరాబాద్, నవంబర్23 (క్విక్ టుడే న్యూస్): సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలనుకునే యువతకు అద్భుతం అవకాశం.. అలాంటి వారి కోసం తెలంగాణలో త్వరలో రిక్రూట్ మెంట్ ర్యాలీ జరగనుంది. తెలంగాణలోని 33 జిల్లాల నుండి సైన్యంలోకి అభ్యర్థులను అగ్నివీరులుగా చేర్చుకోవడానికి ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ నిర్వహించనుంది.. సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలనుకునే యువతకు అద్భుతం అవకాశం.. అలాంటి వారి కోసం తెలంగాణలో త్వరలో రిక్రూట్ మెంట్ ర్యాలీ జరగనుంది. తెలంగాణలోని 33 జిల్లాల నుండి సైన్యంలోకి అభ్యర్థులను

మిగతా 2లో..

## ప్రాంతీయ పార్టీలే బలమైన పునాదులు

### మహారాష్ట్రలో రేవంత్ పప్పులు ఉడకలేదు

### ఎక్స్‌లో పోస్ట్ చేసిన కేటీఆర్



హైదరాబాద్, నవంబర్23 (క్విక్ టుడే న్యూస్): దేశ భవిష్యత్‌కు ప్రాంతీయ పార్టీలే బలమైన పునాదులనే విషయం మహారాష్ట్ర,

మిగతా 2లో..

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
ఆదివారం 24 నవంబర్ 2024
quicktodaynews.com


మొదటి పేజీ తరువాయి..

# మహా విజయం

24 స్థానాల్లో ముందంజలో ఉంది. మహారాష్ట్రలో మొత్తం 288 శాసనసభ స్థానాలుండగా.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు 145 ఎమ్మెల్యేలు అవసరం. ఝార్ఖండ్‌లో జేఎంఎం కూటమి 32 స్థానాల్లో విజయం సాధించి మరో 24 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. అటు భాజపా నేతృత్వంలోని కూటమి 16 స్థానాల్లో గెలిచి, 8 స్థానాల్లో ముందంజలో ఉంది. ఈ రాష్ట్రంలో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలుండగా.. మ్యాజిక్ ఫిగర్ 41.బర్‌హైత్‌లో ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ ఆధిక్యంలో కొనసాగుతున్నారు. గండేలో ఆయన భార్య కల్పనా సోరెన్ ముందంజలో ఉన్నారు. జార్ఖండ్ ఎన్నికల తుది ఫలితాలు రాత్రికి తర్వాత వెల్లడి కానున్నాయి. అయితే ఎన్నికల కమిషన్ ట్రెండ్స్ ప్రకారం జార్ఖండ్‌లో భారత కూటమి మెజారిటీ సాధిస్తుందని తెలుస్తోంది. ట్రెండ్స్ ప్రకారం జార్ఖండ్‌లో మరోసారి హేమంత్ సోరెన్ ప్రభుత్వం ఏర్పాటు కానుంది. తాజా సమాచారం ప్రకారం జార్ఖండ్‌లో ఇండియా అలయన్స్ 50 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఎన్డీయే 29 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. మిగిలిన 2 స్థానాల్లో ఇతరులు ఆధిక్యంలో ఉన్నారు. ఇప్పుడు పరిస్థితి చూస్తే ఈసారి కూడా జార్ఖండ్‌లో మరోసారి హేమంత్ సోరెన్ గెలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. జార్ఖండ్‌లోని 81 అసెంబ్లీ స్థానాలకు ఓట్ల లెక్కింపు జరుగుతోంది. తొలుత పోస్టల్ బ్యాలెట్‌ను లెక్కించి, కొంత సమయం తర్వాత ఈవీఎం యంత్రాల ఓట్ల లెక్కింపు పక్రియ చేపట్టారు. మొదటి పోకడలు ఇప్పుడే ఉద్భవించడం ప్రారంభించాయి. క్రమంగా ఫలితాలపై స్పష్టత వస్తుంది. జార్ఖండ్‌లో 13 నుంచి 27 రౌండ్ల వరకు ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఈసారి ఇద్దరు ముఖ్యమంత్రులు, మాజీ ఉపముఖ్యమంత్రులు ఎన్నికల పోరులో ఉన్నారు. ఒకవైపు భారత కూటమి, మరోవైపు ఎన్డీయే ఉంది. జార్ఖండ్‌లో 24 ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయానికి బ్రేక్‌పడింది. హేమంత్ సోరెన్ ట్రెండ్స్‌లో పునరాగమనం చేస్తున్నాడు. నిజానికి 24 ఏళ్ల జార్ఖండ్ చరిత్రలో ఏ పార్టీ కూడా వరుసగా రెండోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఎప్పుడూ జరగలేదు. అయితే ఈసారి మాత్రం ఆ ట్రెండ్ మారే విధంగా అనిపిస్తోంది. కాగా ఎన్డీయే తరపున బీజేపీ 81 స్థానాలకు గాను 68 స్థానాల్లో, ఏజేఎస్‌యూ 10 స్థానాల్లో తమ అభ్యర్థులను నిలబెట్టాయి. జేడీయూకు రెండు సీట్లు, చిరాగ్ పాశ్వాన్‌కు చెందిన ఎల్‌జేపీ-రామ్‌విలాస్‌కు ఒక సీటు ఇచ్చారు. 2019 ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేసి 79 మంది అభ్యర్థులను నిలబెట్టగా, ంఏ౼ూజ 53 మంది అభ్యర్థులను ప్రకటించింది.

## అది ఫార్మాసిటీ కాదు..

# ఇండస్ట్రియల్ పార్క్

అందజేశారు. దీంతో సొంత నియోజకవర్గ ప్రజలను నేనే ఎందుకు ఇబ్బంది పెడతానని సీఎం వారితో చెప్పారు. కొడంగల్‌లో ఏర్పాటు చేసేది ఫార్మాసిటీ కాదని, ఇండస్ట్రియల్ కారిడార్ అని వివరించారు. నియోజకవర్గంలోని యువత, మహిళలకు ఉపాధి కల్పించడమే తన ఉద్దేశమని తెలిపారు. కాలుష్య రహిత పరిశ్రమలే ఏర్పాటు చేస్తామని, భూసేకరణ పరిహారం పెంపును పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. లగచర్లలోని భూములనే తీసుకోవాలని లేదని ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. రైతుల బాధలు తనకు తెలుసని, తను కూడా రైతు కుటుంబం నుండే వచ్చానని అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా చాలా వెనకబడిందని యువతకు ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నారని సీఎం కమ్యూనిస్టుల నేతలకు చెప్పారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకే పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భూముల సేకరణలో మార్పులు చేస్తామని స్పష్టం చేశారు. వామపక్ష నేతలు ఇచ్చిన రిపోర్టును పరిశీలిస్తామని సీఎం తెలిపారు. మరోవైపు ప్రతిపక్షాలు ప్రభుత్వం కుట్ర చేస్తున్నాయని నేతల మధ్య చర్చ జరిగినట్టు తెలుస్తోంది.

## హైదరాబాద్ తాగునీటి

# అవసరాలపై దృష్టి

తరలింపు పైన సమగ్ర నివేదిక తయారు చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. ఏ ప్రాజెక్టు నుంచి నీటి తరలింపునకు ఎంత వ్యయం అవుతుంది, నీటి లభ్యత పైన పూర్తి అధ్యయనం చేయాలని సూచన..చేశారు. వచ్చే నెల 1వ తేదీ వరకు టెండర్లకు వెళ్లేలా కార్యచరణ రూపొందించాలన్న సీఎం అందుకు తగ్గట్టుగా చర్యలు తీసుకోవాలన్నారు. మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. సమీక్షలో మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ సెక్రటరీ ప్రశాంత్ జె. పాటిల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రాంతీయ పార్టీలే బలమైన పునాదులు

ఝార్ఖండ్ ఫలితాలతో తేలిపోయిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. బలమైన ప్రతిపక్షంగా కూడా నిలవలేని కాంగ్రెస్ దేశంలో ప్రాంతీయ పార్టీలను నాశనం చేస్తోందని ఆక్షేపించారు. ఈ మేరకు భారాస సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.'కాంగ్రెస్ చేతగానీ, అసమర్థత కారణంగానే భాజపా మనుగడ కొనసాగుతోంది. ప్రాంతీయ పార్టీల కృషిని విస్మరిస్తూ జాతీయ పార్టీలైన కాంగ్రెస్, భాజపాలు సిగ్గు లేకుండా విమర్శలు చేస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం ఘోర ఓటమి నుంచి కాంగ్రెస్‌ను కాపాడలేకపోయింది. ఆయన అసత్య ప్రచారాన్ని మరాఠా ప్రజలు నమ్మలేదు. ఇకనైనా తెలంగాణలో గెలిపించిన ప్రజల కోసం, వాళ్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చటం కోసం రేవంత్ పనిచేయాలి. ఏడాది క్రితం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుపై దృష్టి పెట్టాలి. ప్రాంతీయ పార్టీలు లేకుండా చేయాలనే కుట్రలో కాంగ్రెస్ ఎక్కువ కాదు.. భాజపా తక్కువ కాదు'అని కేటీఆర్ పేర్కొన్నారు.

# రైతుల కోసం పోరాటడితే జైలు శిక్ష

ములాఖత్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. '30 మంది అమాయక రైతులను జైల్లో పెట్టారు.. వాళ్ల కోసం పోరాటం చేయండి. ఫార్మా విలేజ్‌ను ప్రజలపై రుద్దుతున్నారని.. అక్కడి పేదల పక్షాన పోరాడాలని ములాఖత్ సందర్భంగా పట్నం నరేందర్‌రెడ్డి చెప్పారు. భూములు ఇవ్వం అన్నందుకు.. కాంగ్రెస్ కార్యకర్తలు ఇష్టం వచ్చినట్టు అరాచకాలు చేస్తున్నారు. కొడంగల్‌లో సర్పంచ్‌గా పనిచేసిన వ్యక్తి.. కాంగ్రెస్ పాలనలో అవమానం భరించలేక ఆత్మహత్య చేసుకున్నారు. ఆయన ఇంటికి అడ్డంగా గోడ కట్టి దారి లేకుండా చేస్తే అవమానం భరించలేక క్షోభతో బలవన్మరణానికి పాల్పడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి చక్రవర్తి, నియంత కాదు. సొంత నియోజకవర్గమైతే అదేమైనా మీ సామ్రాజ్యమా ?నాడు శిశుపాలుని పాపాలు లెక్క పెట్టినట్టు.. నేడు రేవంత్ పాపాలను ప్రజలు లెక్క పెడుతున్నారు. భూ కుంభకోణాలు, ఫార్మా విలేజ్ పేరిట దౌర్జన్యాలు చేస్తున్నారు. తమ భూములను ప్రభుత్వం దౌర్జన్యంగా గుంజుకుంటే ఇవ్వబోమన్న ఒకే ఒక్క మాటకి.. 30 మందికి పైగా రైతులు జైళ్లలో మగ్గుతున్నారు. వారి కుటుంబాలకు మేం ఒక్కటే చెబుతున్నాం.. మీరు భయపడాల్సిన అవసరం లేదు.. మీ వెనక కేసీఆర్ ఉన్నారు. తప్పకుండా న్యాయం, ధర్మం గెలుస్తుంది. రేవంత్ రెడ్డికి రాజకీయ భవిష్యత్తు లేకుండా గుణపాఠం చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# వయనాడ్‌లో ప్రియాంక భారీ విజయం

### తొలిసారి లోక్‌సభలో అడుగుపెడుతున్న చెల్లి
### అన్న రాహుల్ మెజార్టీని దాటేసి రికార్డ్
### ప్రియాంకాగాంధీ గెలుపుపై సీఎం రేవంత్ హర్షం



**వయనాడ్, నవంబర్23:** కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకగాంధీ తొలి అడుగులోనే విజయఢంకా మోగించారు. వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికలో భారీ విజయాన్ని దక్కించుకున్నారు. ఈ స్థానంలో తన సమీప అభ్యర్థిపై 3.94లక్షలకు పైగా ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. దీంతో అన్నా చెల్లెల్లిద్దరూ లోక్‌సభ సభ్యులయ్యారు. తల్లి సోనియా ఇప్పటికే రాజ్యసభలో ఉన్నారు. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఈ స్థానంలో తన సోదరుడు రాహుల్ గాంధీ సాధించిన 3.64లక్షల ఓట్ల మెజార్టీని ప్రియాంక దాటేశారు. వయనాడ్‌లో 2019 లోక్‌సభ ఎన్నికల్లో సీపీఐ నేత పీపీ సునీర్‌పై 4.3 లక్షల మెజార్టీతో రాహుల్ గాంధీ విజయం సాధించారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్ గాంధీ.. సీపీఐ నాయకురాలు అన్నీ రాజాపై 3.64 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రాయ్‌బరేలీలోనూ విజయం సాధించడంతో ఆ తర్వాత ఈ స్థానాన్ని వదులుకున్నారు. దీంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్య మైంది. అనంతరం ప్రియాంక రంగంలోకి దిగారు. ఝార్ఖండ్ తొలి విడత ఎన్నికలతో పాటుగా నవంబర్ 13న ఈ స్థానంలో పోలింగ్ జరిగింది. వయనాడ్ ఉప ఎన్నికల్లో యూడీఎఫ్ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రియాంక గాంధీ రికార్డు మెజారిటీతో ప్రభంజనం సృష్టించారు. 2024 ఎన్నికల్లో రాహుల్ గాంధీ పేరిట నమోదైన మెజారిటీ రికార్డును ప్రియాంక బద్ధలు కొట్టారు. శనివారం మధ్యాహ్నం వయనాడ్‌లో ప్రియాంక గాంధీ మెజారిటీ 3 లక్షల 77 వేల 517 ఓట్లు దాటింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీకి వయనాడ్‌లో 3,64,422 ఓట్ల మెజారిటీ దక్కింది. ఈ రికార్డును బద్ధలు కొట్టి అన్న మెజారిటీ రికార్డును తిరగరాసిన చెల్లిగా ప్రియాంక గాంధీ నిలిచింది. అన్ని రౌండ్ల కౌంటింగ్ పూర్తయ్యే సమయానికి వయనాడ్‌లో ప్రియాంక గాంధీకి 4 లక్షల మెజారిటీ దక్కొచ్చనే అంచనాలున్నాయి. వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీకి ప్రజలు రికార్డు స్థాయిలో విజయాన్ని అందిస్తారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈమేరకు శనివారం రేవంత్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. వయనాడ్ ప్రజలు ఆమెకు రికార్డు స్థాయి విజయాన్ని అందిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఘన విజయంతో తొలిసారిగా ప్రియాంక గాంధీ పార్లమెంటులో అడుగుపెట్టబోతున్నారని హర్షాన్ని వ్యక్తం చేశారు.

మొదటి పేజీ తరువాయి..

# అధునాతన సాగుపై అవగాహన

సంబంధించి స్టాల్స్ ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయ యూనివర్సిటీ అభివృద్ధి చేసిన కొత్త వంగడాలు, ఆయిల్ ఫామ్ కంపెనీల కొత్త ఆవిష్కరణలను రైతుల ముందు ఉంచాలని చెప్పారు. ఎలక్ట్రిక్ ట్రాక్టర్లు, ముందులు కొట్టేందుకు డ్రోన్లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను సైతం ప్రదర్శించాలని అన్నారు. 30న జరిగే ఈ సభకు అప్పటికప్పుడు వెళ్లి వచ్చేలా కాకుండా మూడు రోజుల పాటూ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెల 28వ తేదీ నుండి స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 23 లక్షల మంది రైతులకు రుణమాఫీ జరిగిందని అధికారులు సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. ఆధార్ నంబర్ తప్పుగా ఉండటం, బ్యాంక్ ఖాతాల్లో పేర్లు తప్పుగా ఉండటం లాంటి కారణాల వల్ల కొంతమందికి మాత్రం మాఫీ జరగలేదని తెలిపారు. సమావేశంలో వ్యవసాయ మంత్రి తుమ్మల, అధికారులు పాల్గొన్నారు. మరోవైపు ఈరోజునే ఇరిగేషన్ అధికారులతోనూ సీఎం సమావేశం అయ్యారు. జంట నగరాల తాగునీటి అవసరాల కోసం 20 టీఎంసీల గోదావరి నీటిని తరలింపు అంశంపై జూబ్లిహిల్స్ లోని తన నివాసంలో రేవంత్ రెడ్డి నీటి పారుదల శాఖ, జలమండలి అధికారులతో చర్చించారు. తెలంగాణ కోర్ అర్బన్ రీజన్ హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాల కోసం 20 టీఎంసీల గోదావరి నీటిన తరలించడానికి సంబంధించి సమగ్ర నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.

# అదానీకి యూఎస్ సెక్యూరిటీ ఎక్స్ఛేంజ్ కమిషన్ సమన్లు

ఇన్వెస్టర్లను మోసం చేశారని, ప్రభుత్వ అధికారులకు లంచం ఇచ్చినట్లు యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ ఆరోపించిన విషయం తెలిసిందే. సోలార్ ప్రాజెక్టు కాంట్రాక్టులు పొందేందుకు భారతీయ అధికారులకు 250 మిలియన్ డాలర్లు లంచం ఇచ్చినట్లు అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ అమెరికాలో క్రిమినల్ అభియోగాలను ఎదుర్కొంటున్నారు. గౌతమ్ అదానీపై విదేశీ లంచం, సెక్యూరిటీల మోసం, వైర్‌ఫ్రాడ్ కుట్ర, సంబంధిత అభియోగాలు నమోదైన విషయం తెలిసిందే. రెండు దశాబ్దాల్లో రెండు బిలియన్ డాలర్ల విలువైన సోలార్ కాంట్రాక్టులు దక్కించుకునేందుకు అదానీ 250 మిలియన్ డాలర్లకుపైగా లంచం ఇచ్చినట్లు ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. అయితే, అదానీ గ్రూప్ ఆరోపణలను ఖండించింది. కంపెనీ కార్యకలాపాలు అన్నిరంగాల్లో పారదర్శకత, నిబద్ధతను ప్రదర్శిస్తామని పేర్కొంది. వాటాదారులు, భాగస్వాములు, ఉద్యోగులకు పూర్తిగా కట్టుబడి ఉండే చట్టాలను గౌరవించే సంస్థ అని పేర్కొంది.

# కేటీఆర్‌పై క్రిమినల్ పిటిషన్

వేశారు. 2011లో శోధ కన్‌స్ట్రక్షన్స్ ప్రారంభమయ్యిందని, ఆ కంపెనీకి ఎండీగా కందాల దీప్తిరెడ్డి వ్యవరిస్తున్నారని ఆయన తెలిపారు. ఆ సంస్థలో తనకు ఎటువంటి షేర్లు లేవని చెప్పారు. కనీసం తాను కంపెనీ డైరెక్టర్ కూడా కాదని స్పష్టం చేశారు. అయితే శోధ కన్‌స్ట్రక్షన్స్‌తో తనను లింక్ చేస్తూ కేటీఆర్ అందర్నీ తప్పుదారి పట్టిస్తున్నారంటూ సృజన్ రెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు. అమృత్-2లో ప్యాకేజీ-1 కాంట్రాక్ట్‌ను ఏఎమ్ఆర్-శోధ-ఐహెచ్‌పీ జాయింట్ వెంచర్ కింద దక్కించుకున్నారని ఆయన తెలిపారు.

# హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ జోరు

కనబరిచిందని స్థిరాస్తి కన్సల్టెన్సీ సంస్థ నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక తెలిపింది. అక్టోబర్‌లో హైదరాబాద్ లో స్థిరాస్తి రిజిస్ట్రేషన్లు 20 శాతం పెరిగాయని, రియల్ ఎస్టేట్ మార్కెట్ కార్యకలాపాలలో చెప్పుకోదగ్గ పెరుగుదలను కనిపించిందని ఈ సంస్థ సర్వే రిపోర్టు తెలిపింది. అక్టోబర్ నెలలో మొత్తం 5,985 రెసిడెన్షియల్ యూనిట్లు విక్రయించారు. రూ. 3,617 కోట్ల గృహాల అమ్మకాలు జరిగాయని సర్వే తెలిపింది. హైదరాబాద్ నగరంలో నివాస ప్రాపర్టీ లావాదేవీలలో ఏడాదికి 14 శాతం పెరుగుదల నమోదు అవుతున్నట్లు నైట్ ఫ్రాంక్ సంస్థ తెలిపింది. ఆగస్టు, సెప్టెంబరులో రియల్ ఎస్టేట్ అమ్మకాలు క్షీణించాయని, అయితే అక్టోబర్ బలమైన రికవరీ సాధించినట్లు నైట్ ఫ్రాంక్ సంస్థ తెలిపింది. ఆగస్టులో 27 శాతం, సెప్టెంబరులో 24 శాతం రియల్ ఎస్టేట్ విక్రయాలు క్షీణించాయి. అక్టోబర్‌లో 20 శాతం స్థిరాస్తి మార్కెట్ పుంజుకున్నట్లు సర్వేలో స్పష్టమైంది.

# మరిన్ని ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు

చేసింది. ప్రిన్సిపల్ సెక్రెటరీ బీ.వెంకటేశం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. బోధన్, పెద్దపల్లి, డోర్నకల్, సత్తుపల్లి, వైరా, కోదాడ, కొత్తగూడెం, నకిరేకల్, నాగార్జున సాగర్, తాండూరు, మక్తల్, రామగుండం, నారాయణ్ పేట, జుక్కల్, చొప్పదండి, కల్వకుర్తి, నిజామాబాద్ రూరల్, వనపర్తి, చేవేళ్ల, జగిత్యాల, వికారాబాద్, గద్వాల, ధర్మపురి, మెదక్, మేడ్చల్, ఆర్మూరు నియోజకవర్గాలకు ఇంటిగ్రెటెడ్ స్కూల్స్ మంజూరు అయ్యాయి. అక్టోబర్ 11న ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్‌కు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అదే రోజు మొదటి విడతలో మంజూరైన 28 ప్రాంతాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు శంకుస్థాపన చేశారు. ఇప్పటికే వీటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5వేల కోట్లు కేటాయించగా.. ఒక్కో స్కూల్ నిర్మాణానికి రూ.26 కోట్లు ఖర్చు చేయనున్నారు.తెలంగాణ ప్రభుత్వం నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెట్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో.. ఒక్కో దాంట్లో 2,560 మంది విద్యార్థులు 4వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ (12వ తరగతి) వరకు చదువుకోనున్నారు. వీటిల్లో వేర్వేరు బ్లాక్‌లు ఉంటాయి.

# కర్ణాటకలో కాంగ్రెస్ జోష్

### మూడు ఉప ఎన్నికల్లో ఘన విజయం
### ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన సీఎం సిద్ధరామయ్య

**బెంగళూరు, నవంబర్23:** కర్ణాటకలో మూడు అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో విజయం సాధించింది. శిగ్గావ్, సండూరు, చెన్నపట్నలలో ఆ పార్టీ అభ్యర్థుల విజయంపై సీఎం సిద్ధరామయ్య హర్షం వ్యక్తం చేశారు. మూడు స్థానాల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థుల్ని గెలిపించిన ప్రజలకు 'ఎక్స్' వేదికగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విపక్షాలు నిరంతరం దూషణలు, తప్పుడు ఆరోపణలకు ఎదురొడ్డి సాధించిన ఈ విజయం ఓ అద్భుతంలా కనబడుతోందన్నారు. ఈ సమయంలో ఈ విజయానికి కృషిచేసిన కార్యకర్తలు, నేతలను అభినందించారు. ఈ గెలుపుతో ప్రభుత్వంపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ ఫలితాలు ప్రజల కోసం పనిచేయాలనే తమ సంకల్పాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయన్నారు. కర్ణాటకలోని చెన్నపట్నలో జేడీఎస్ అభ్యర్థి, మాజీ సీఎం కుమారస్వామి తనయుడు నిఖిల్ కుమారస్వామిపై.. శిగ్గావ్, సండూరు స్థానాల్లో భాజపా అభ్యర్థులపై కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. 2023లో జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఈ మూడు స్థానాలను మూడు ప్రధాన పార్టీలు గెలుచుకున్నవే. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో శిగ్గావ్‌లో భాజపా అభ్యర్థి బసవరాజ బొమ్మై, చెన్నపట్నలో జేడీఎస్ అభ్యర్థి కుమారస్వామి, సండూరులో కాంగ్రెస్ అభ్యర్థి తుకారాం అప్పట్లో గెలిచారు. ఈ ముగ్గురూ 2024 లోక్‌సభ ఎన్నికల్లో గెలిచి తమ శాసనసభ సభ్యత్వాలకు రాజీనామా చేయడంతో ఉప ఎన్నికలు అనివార్య మయ్యాయి. అయితే, తాజాగా నిర్వహించిన ఉప ఎన్నికల్లో గతంలో గెలిచిన స్థానాన్ని నిలబెట్టుకోవడంతో పాటు మరో రెండు స్థానాలను కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకుంది.

## రోడ్డుపై చల్లా చదురుగా పడిపోయిన

# ఇంటింటి సర్వే దరఖాస్తులు



హైదరాబాద్, నవంబర్23 (క్విక్ టుడే న్యూస్): స్థిర చరాస్తులు సంబంధించిన అంశాలను కూడా నమోదు చేస్తుంది. ఉరకంగా చెప్పాలంటే ఒక వ్యక్తికి సంబంధించిన పూర్తి చరిత్ర ఈ 75 ప్రశ్నల రూపంలో ప్రభుత్వం సేకరిస్తుంది. ప్రభుత్వం సేకరించి సమాచారం భద్రతపై అనుమానాలకు చెక్ పెడుతూ ఎప్పటికప్పుడు మంత్రులు మాట్లాడారు. సమాచారం మొత్తం కూడా కేవలం కోట్ల రూపంలోనే సేకరిస్తున్నామని చెప్పారు. ఆధార్ తప్పనిసరి కాదని ఇస్తే మంచిదని వివరించారు. దీంతో ప్రజలు తమ సమాచారం చేతకు ముందుకు వచ్చారు. ఈ సమాచారంలో ఆధార్ నెంబర్ ఆప్షనల్ అయినప్పటికీ సమాచార భద్రతపై నమ్మకంతో ఆధార్ నెంబర్ను ఇచ్చారు అయితే నిన్న తార్నాక రోడ్డుపై సమగ్ర ఇంటింటి సర్వే కి సంబంధించిన ఫీల్ చేసిన అప్లికేషన్లు చెల్లాచెదురుగా పడిపోయిన ఒక వీడియో సోషల్ మీడియాలో చక్కెరలు కొట్టింది. అప్లికేషన్ల మీద ఆధార్ నెంబర్లు ఇతర విలువైన సమాచారం ఉంది అయితే ఎందుకు గొప్పగా చెప్పి సమగ్ర కుటుంబ సర్వే వివరాలను సేకరించి ఇలా రోడ్డుపాలు చేయడంపై సోషల్ మీడియాలో ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రజలు. ఇంత విలువైన సమాచారాన్ని ఇంత నిర్లక్ష్యంగా రోడ్డున పడేస్తారా అంటూ కామెంట్లు పెట్టారు.ఇక ఈ విషయం ప్రభుత్వం దృష్టి వరకు వెళ్ళింది దీనిపై బీసీ కమిషన్ వెంటనే స్పందించింది బీసీ కమిషన్ చైర్మన్ జై నిరంజన్ సంబంధిత అధికారుల నుంచి సమాచారం తెలుసుకొని ఆ దరఖాస్తులు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాకు చెందినవిగా అధికారులు కోడ్ ఆధారంగా నిర్ధారించటంతో వెంటనే దీనిపై సమగ్రమైన రిపోర్టు అందించాలని ఆదేశించారు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కులాల కుటుంబ సర్వే దరఖాస్తులు రోడ్డుపై పడటం ఏమిటని ఇంతటి నిర్లక్ష్యం వహించిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకుంటామని చెప్పింది. దీనికి సంబంధించిన పూర్తి నివేదిక శనివారం నాలుగు గంటల లోపుగా కమిషన్కు అందించాలని జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్ చల్ జిల్లా కలెక్టర్లకు విట్టల్ ద్వారా ఆర్డర్స్ ఇష్యూ చేసింది బీసీ కమిషన్. ఇక ఈ అంశంపై రాష్ట్ర డిజిపి దృష్టికి కూడా తీసుకెళ్లారు. మొత్తానికి ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకుంది ఇంతటి నిర్లక్ష్యం వహించిన అధికారులపై నివేదికద్ర వెంటనే చర్యలు తీసుకునేందుకు సిద్ధమైంది.

# అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

అగ్నివీరులుగా చేర్చుకొవడానికి ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ నిర్వహించనుంది.. 08 డిసెంబర్ 2024 నుంచి 16 డిసెంబర్ 2024 వరకు రంగారెడ్డి జిల్లాలోని జీఎంసీ బాలయోగి అథ్లెటిక్ స్టేడియం (గచ్చిబౌలి స్టేడియం) లో తెలంగాణ అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ 2024 జరగనుంది.. తెలంగాణ లోని 33 జిల్లాలైన ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, హైదరాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, కుమురంభీం ఆసిఫాబాద్, మహబూబాబాద్, మహబూబ్ నగర్, మెదక్, మంచిర్యాల, మేడ్చల్-మల్కాజిగిరి, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వికారాబాద్, వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి అభ్యర్థులకు అగ్నివీర్ జనరల్ డూటి, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ క్లర్క్ / స్టోర్ కీపర్ అగ్నివీర్ ట్రేడ్స్ మెన్ 10 % ఉత్తీర్ణత, అగ్నివీర్ ట్రేడ్స్ మెన్ 8 % ఉత్తీర్ణత కేటగిరీలకు ర్యాలీ నిర్వహించనున్నారు. రిక్రూట్ మెంట్ కార్యాలయం (టెలి నంబర్ 040-27740059, 27740205) నుంచి అన్ని రిక్రూట్ మెంట్ సంబంధిత సందేహాలను అడిగి తెలుసుకోవచ్చు..

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే

QUICK TODAY

ఆదివారం 24 నవంబర్ 2024

quicktodaynews.com



## పెన్షన్ దారుడు మరణిస్తే
# భార్యకు నెల రోజుల్లోనే పెన్షన్

**పింఛన్ దారులకు తీపికబురు చెప్పిన ఏపీ ప్రభుత్వం**

**అమరావతి, నవంబర్23 (క్విక్ టుడే న్యూస్):** పెన్షన్‌దారుడు మరణిస్తే భార్యకు వెంటనే వితంతు పెన్షన్ మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పెన్షన్‌దారుడు నవంబర్ 1 తరువాత మరణిస్తే మరణ ధ్రువీకరణ పత్రాన్ని పింఛనుదారుడి భార్య నవంబర్ 15 లోపు గ్రామ, వార్డు సచివాలయాలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లకు అందచేస్తే, ఆమోదం పొందిన తరువాత డిసెంబర్ 1 నుంచి వితంతు పెన్షన్ మంజూరు చేస్తారు. ఒకవేళ నవంబర్ 15 తరువాత అందజేస్తే, 2025 జనవరి 1న నుంచి వితంతు పెన్షన్ మంజూరు చేస్తారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి జి. వీరపాండియన్ ఉత్తర్వులు విడుదల చేశారు.జీవిత భాగస్వామి పెన్షన్ మంజూరు కోసం ప్రామాణిక ఆపరేటింగ్ విధానం (ఎస్‌వోపీ) ఇచ్చారు. కుటుంబ పోషణ కోసం ప్రతి నెలా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద ఇప్పటికే ఉన్న పెన్షనర్ మరణిస్తే, జీవిత భాగస్వామి పెన్షన్ (వితంతువు) మంజూరు చేస్తారు.

## అనంతపురం జిల్లాలో
# ఘోర రోడ్డు ప్రమాదం

**ఆటోను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు.. నలుగురు మృతి, 8 మందికి గాయాలు**

**అనంతపురం, నవంబర్23 (క్విక్ టుడే న్యూస్):** అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం తలగాసిపల్లె గ్రామ సమీపంలో 44వ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వ్యవసాయ కూలీలతో వెళ్తున్న ఆటోను ఏపీఎస్‌ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదస్థలిలోనే ఇద్దరు మృతి చెందగా, మార్గమధ్యలో మరో ఇద్దరు మృతి చెందారు. కుట్లూరు మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన 12 మంది వ్యవసాయ కూలీలు ఆటోలో గార్లదిన్నె పని కోసం వెళ్లారు. పని ముగించుకుని తిరిగి వారి స్వగ్రామానికి ఆటోలో వెళ్తుండగా ఎదురుగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఆటోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రాంజమనమ్మ, బాల గద్దయ్య, డి.నాగమ్మ, నాగమ్మ ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన కూలీలను అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనాస్థలిని ఎస్పీ, డీఎస్పీ పరిశీలించారు. ఆర్టీసీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు...ఈ ప్రమాదంపై కేసు నమోదు చేశారు.

# రూ.18.27కోట్ల దీపావళి బోనస్

**సింగరేణి రిటైర్డ్ కార్మికులకు దీపావళి బోనస్**

**ఈ నెల 27న ఖాతాల్లో జమ**

**సింగరేణి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ వెల్లడి**

**హైదరాబాద్, నవంబర్23 (క్విక్ టుడే న్యూస్):** సింగరేణి రిటైర్డ్ కార్మికులకు సంబంధించిన దీపావళి బోనస్ రూ.18.27కోట్లు ఈ నెల 27న ఖాతాల్లో జమ చేస్తామని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ వెల్లడించారు. 2023-24 ఆర్థిక సంవత్సరం, ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి అక్టోబర్ 24 మధ్య పని చేసి రిటైర్డ్ అయిన కార్మికులకు సంబంధించి పర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డు స్కీమ్ (దీపావళి బోనస్) సొమ్మును విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 27న ఆయా కార్మికుల ఖాతాల్లో దీపావళి బోనస్ జమవుతుందని సీఎండీ ఒక ప్రకటనలో వెల్లడించారు. దాదాపు 2,754 మంది కార్మికులకు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి గరిష్ఠంగా రూ.93,750 చొప్పున మొత్తంగా రూ.18.27కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 27న రిటైర్డ్ కార్మికుల ఖాతాల్లో జమ చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆర్థిక, సిబ్బంది వ్యవహారాల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు.

# ఒకే రోజున గ్రూప్-2, ఆర్ఆర్బీ పరీక్షలు

**గ్రూప్-2 పరీక్షను వాయిదా వేయాలని డిమాండ్**

**హైదరాబాద్, నవంబర్23 (క్విక్ టుడే న్యూస్):** తెలంగాణ గ్రూప్-2 పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించనున్నారు. అయితే గ్రూప్-2 సర్వీస్ పరీక్ష తేదీనే రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు పరీక్ష నిర్వహిస్తోంది. ఆర్ఆర్బీ జూనియర్ ఇంజినీర్ పోస్టుల భర్తీకి డిసెంబర్ 16న పరీక్ష నిర్వహించనున్నారు.అయితే ఒకే రోజు రెండు పరీక్షలు ఉండడంతో ఏ పరీక్షకు హాజరవ్వాలో అని అభ్యర్థుల్లో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రూప్-2, ఆర్ఆర్బీ జేఈ రెండు పరీక్షలకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు ఉన్నారు. ఈ నేపథ్యంలో రెండు పరీక్షలలో ఒకటి వదులుకోవాల్సి వస్తోందని అభ్యర్థులు వాపోతున్నారు. రెండు పరీక్షల్లో ఏదోకటి వాయిదా వేయాలని రైల్వే శాఖతో పాటు టీజీపీఎస్సీని కోరుతున్నారు.టీజీపీఎస్సీ గ్రూప్-2 పోస్టుల భర్తీకి వచ్చే నెల 15,16 తేదీల్లో రాత పరీక్షలు నిర్వహించనున్నట్లు షెడ్యూల్ విడుదల చేసింది. గ్రూప్-2 పరీక్షలకు డిసెంబర్ 9న హాల్ టికెట్లు వెబ్?సైట్?లో అందుబాటులో ఉంచనున్నారు. గ్రూప్-2 పరీక్ష పూర్తి టైమ్ టేబుల్, సూచనలను టీజీపీఎస్సీ వెబ్?సైట్?లో ఉంచింది. గ్రూప్-2 పేపర్-1 ను డిసెంబరు 15వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 నిర్వహిస్తారు. డిసెంబరు 16వ తేదీ పేపర్?3, 4 పరీక్షలు నిర్వహించనున్నారు. గ్రూప్-2 ప్రతి పేపరులో 150 ప్రశ్నలు 150 మార్కులకు నిర్వహించనున్నారు. అభ్యర్థులకు హాల్?టికెట్లు డౌన్?లోడ్? సమయంలో ఏవైనా సాంకేతిక ఇబ్బందులు వస్తే 040-23542185 లేదా 040-23542187 నంబర్లకు సంప్రదించాలని టీజీపీఎస్సీ తెలిపింది.

## జానీ మాస్టర్ బెయిల్
# రద్దు పిటిషన్‌ను కొట్టివేత

**హైదరాబాద్, నవంబర్23 (క్విక్ టుడే న్యూస్):** లైంగింక వేధింపుల కేసులో అరెస్ట్ అయిన కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ ప్రస్తుతం బెయిల్‌పై ఉన్నారన్న విషయం తెలిసిందే. అయితే తాజాగా ఆయన బెయిల్‌ను రద్దు చేయాలంటే సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను ధర్మాసనం కొట్టేసింది. ఈ సందర్భంగా సుప్రీం పలు కీలక వ్యాఖ్యలు చేసింది..సుప్రీం కోర్ట్ ఊరటనిచ్చింది. లైంగిక వేధింపుల కేసులో అరెస్ట్ అయిన జానీ మాస్టర్‌కు ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలన్న అంశంపై సుప్రీం కీలక నిర్ణయం తీసుకుంది. జానీ మాస్టర్ బెయిల్ రద్దు చేయాలన్న పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టేసింది. హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేశారు.తనను లైంగికంగా వేధించారంటూ తోటి మహిళా కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జానీ మాస్టర్‌ను అరెస్ట్ చేయగా ఆయన బెయిల్ మీద బయటకు వచ్చారు. 37 రోజుల పాటు జైల్లో ఉన్న జానీ మాస్టర్‌కు రంగారెడ్డి జిల్లా కోర్టు అక్టోబర్ 24వ తేదీన బెయిల్‌ను అందించారు. అయితే తాజాగా బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ ఆ కేసులోని ఫిర్యాదుదారు దాఖలు చేసిన పిటిషన్ శుక్రవారం సుప్రీంకోర్టులో విచారణకు వచ్చింది. ఈ విషయమై జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ సతీష్‌చంద్ర మిశ్రలతో కూడిన ధర్మాసనం దాన్ని డిస్మిస్ చేసింది. ఇదిలా ఉంటే లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొన్న తర్వాత తొలిసారి జానీ మాస్టర్ ఇటీవల పబ్లిక్‌గా మాట్లాడారు. జబర్దస్త్ రాకేష్ నటించిన 'కేసీఆర్' మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు హాజరైన జానీ మాస్టర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఇటీవల కొన్ని కొన్ని సంఘటనలు జరిగాయి.. ఇలా జరిగినప్పుడు బయటకు ఎవ్వరూ రారు.. నన్ను నమ్మిన ప్రతీ ఒక్కరికీ.. ఇంట్లో బిడ్డలా అనుకుని ఆశీర్వదించిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మీరు పెట్టుకున్న నమ్మకం ఎక్కడికి పోదు.. త్వరలోనే అన్నీ తెలుస్తాయ్' అని ఎమోషన్ అయ్యారు.

# ఫలించిన బీజేపీ వ్యూహాలు

**ఓబీసీ ఓట్ల సమీకరణలో విజయం**

**మహిళలను ఆకట్టుకోవడంలోనూ పైచేయి**

**మహాయతి విజయంలో వీరే కీలకం**



**ముంబై, నవంబర్23:** పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్డీయే సర్కారుకు షాకిచ్చిన మహారాష్ట్ర ఆరు నెలలు తిరగక ముందే మళ్లీ అక్కున చేర్చుకుంది. అక్కడ జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఈ కూటమి బలంగా పుంజుకొంది. విజయమే పరమావధిగా 'మహాయుతి' ప్రదర్శించిన శక్తి'యుక్తు'లు కూటమికి విజయాన్ని కట్టబెట్టాయి. మహాయుతిలో ఓట్ల బదలాయింపు సజావుగా సాగినట్లు ఫలితాలు వెల్లడిస్తున్నాయి. మరోవైపు మహావికాస్ అఘాడీలో సీట్ల సర్దుబాటు వేళ తలెత్తిన విభేదాలు ఎన్నికలపై ప్రతికూల ప్రభావం చూపాయి. కాంగ్రెస్ నిర్ణయాలకు దిల్లీ అనుమతులుండాలంటూ సంజయ్ రౌత్ విమర్శించడం, దీనికి హస్తం నేత నానా పటౌలే స్పందన వంటివి ఇరు పార్టీల ఓటర్లను ఏకం కాకుండా చేశాయి. అఘాడీ కూటమిని నష్టపర్చాయి. ముఖ్యంగా మహిళ, ఓబీసీ, రైతుల అండతో బిజెపి కూటమి అధికారాన్ని నిలుపుకొంది. లోక్‌సభ ఎన్నికల్లో వ్యతిరేకతను అధిగమించి మరోసారి అధికారం చేపట్టబోతోంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా నేతృత్వంలోని మహాయుతి సర్కారు పట్టు నిలుపుకొంది. 2019 నుంచి ముగ్గురు ముఖ్యమంత్రులు, నలుగురు డిప్యూటీ సీఎంలను చూసిన ఈ రాష్ట్ర ఎన్నికలు హోరాహోరీగా జరిగాయి. ఓబీసీ ఓట్ల సమికరణ, ఆకర్షణీయమైన పథకాలు, మహిళల ఓట్లు విజయంలో కీలక భూమిక పోషించాయి. భాజపా, శివసేన శిందే, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ.. ఇలా మూడు పార్టీలు మెరుగైన ప్రదర్శన చేయడం కూటమి విజయానికి దోహదం చేశాయి. ఈసారి ప్రధాన పార్టీలైన భాజపా- కాంగ్రెస్ 76 సీట్లలో ముఖాముఖి తలపడ్డాయి. గత కొన్నేళ్లుగా పలుచోట్ల జరిగిన ఇలాంటి పోరులో హస్తం పార్టీ పక్షాన సానుకూల ఫలితాలు వచ్చిన సందర్భాలు అతి తక్కువ. ఈసారి ఫలితాలను జాగ్రత్తగా గమనిస్తే.. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 44 సీట్లను గెలుచుకోగా.. ఈసారి ఆ సంఖ్య గణనీయంగా పడిపోయింది. ఆ మేరకు భాజపాకు సీట్ల సంఖ్యలో పెరుగుదల కనిపించింది. మహారాష్ట్ర రాజకీయాల్లో 11 జిల్లాలున్న విదర్భలో విజయాన్ని అధికారానికి ద్వారంగా భావిస్తారు. ఇక్కడ 62 స్థానాలున్నాయి. కొన్నేళ్లుగా ఇక్కడ భాజపా ఆధిక్యాన్ని ప్రదర్శిస్తోంది. కానీ, 2019లో కొంత మెజార్టీ తగ్గింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో ఇక్కడ భాజపా తీవ్రంగా దెబ్బతింది. ఫలితంగా మహావికాస్ అఘాడీ 10 మంది ఎంపీలను దక్కించుకొంది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లోనూ తమదే హవా అనుకుంది. కానీ ప్రచారం మొదలయ్యాక, ఎన్నికల దగ్గర పడ్డాక పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ముఖాముఖి తలపడ్డ స్థానాల్లో దాదాపు 40 సీట్లలో మహాయుతి విజయం సాధించింది. ఈ ప్రాంతం వ్యవసాయా ధారితమైంది. పత్తి, సోయాబీన్ ప్రధాన పంటలు. కాంగ్రెస్ ఇక్కడి వారిని ఆకట్టుకొనేందుకు చేసిన ప్రచారం అంతగా ఫలితం చూపలేదు. సోయా రైతులకు రూ.7,000 మద్దతు ధర ఇస్తామని చెప్పినా ఫలితం రాలేదు. విదర్భ ప్రాంతంలోని నాగ్‌పుర్‌లో ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయం ఉంది. ఆ సంస్థ ప్రభావం అక్కడా, ఆ చుట్టుపక్కల ప్రాంతాలపై బలంగా పనిచేసింది. గత ఎన్నికల్లో కమలం విషయంలో ఆర్‌ఎస్‌ఎస్ కాస్త కినుక వహించిందన్న ప్రచారం జరిగింది. ఈసారి మాత్రం వారి మద్దతు మహాయుతికి బాగా లభించినట్లు చెబుతున్నారు.ఈ ఎన్నికలను అత్యధికంగా ఓబీసీ సమికరణ ప్రభావితం చేసిన అంశంగా చూడాలి. కీలకమైన మరాఠా ఓటర్లు మహావికాస్ అఘాడీలోని కాంగ్రెస్ వైపు కొంత మొగ్గు చూపుతున్నట్లు గ్రహించిన కమల బృందం తన వ్యూహానికి పదును పెట్టింది. మరాఠా వంటి బలమైన వర్గం కాకుండా ఉన్న ఇతరత్రా వర్గాలన్నింటినీ భాజపా ఏకీకృతం చేసింది. ముఖ్యంగా ఓబీసీ ఓట్ల పైనే ప్రధానంగా దృష్టి పెట్టింది.

# ప్రజలంతా ప్రధాని మోదీ వెంటే

**సీఎం ఎవరన్నది కూటమి నిర్ణయిస్తుంది**

**ఫలితాలపై మాజీ సిఎం ఫడ్నవీస్ స్పందన**



**ముంబై, నవంబర్23:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార 'మహాయుతి'కూటమి అద్భుత విజయం సాధించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను సైతం అందని రీతిలో సీట్లు సాధించి సునామీ సృష్టించింది. ఈ అఖండ విజయంపై భాజపా సీనియర్ నేత, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడణవీస్ స్పందించారు. ప్రజలంతా నరేంద్ర మోదీ వెంటే నిలిచారనడానికి ఈ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. ఇలాంటి భారీ విజయం సాధించడంలో సహకరించిన మహిళలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనేక తప్పుడు ఆరోపణలు, బూటకపు కథనాలను ప్రచారం చేయడం, మతం ఆధారంగా ఓటర్లను వేరు చేయడం వంటి విపక్ష పార్టీల ప్రయత్నాలను జనం విఫలం చేశారన్నారు. తమ కూటమి విజయంపై ముంబయిలో విలేకర్లతో మాట్లాడారు. మహారాష్ట్ర ఓటర్లు, పార్టీ శ్రేణులు, నేతల మద్దతు వల్లే విపక్షాల 'చక్రవ్యూహం'ను విచ్ఛిన్నం చేయడంలో తాను విజయవంతమయ్యానన్నారు. ముఖ్యమంత్రి పదవి విషయంలో ఎలాంటి వివాదం లేదని.. తదుపరి సీఎం ఎవరనే విషయంపై 'మహాయుతి' నేతలు నిర్ణయిస్తారని ఫడణవీస్ స్పష్టం చేశారు. సీఎం ఏక్‌నాథ్ శిందే సారథ్యంలోని పార్టీనే బాలాసాహెబ్ ఠాక్రే నిజమైన శివసేన అని ప్రజలే చూపించారన్నారు. ఇది భాజపా విజయమన్న ఫడణవీస్.. ఇందులో తన పాత్ర చాలా చిన్నదేనని వ్యాఖ్యానించారు.

# 29 రాష్ట్రాల్లోనే బెస్ట్ సీఎం రేవంత్ రెడ్డి

**రేవంత్ రెడ్డిది మిడిల్ క్లాస్ మెంటాలిటీ**

**టాలీవుడ్ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ ప్రశంసలు**

**హైదరాబాద్, నవంబర్23 (క్విక్ టుడే న్యూస్):** ఇండియాలోని 29 రాష్ట్రాల్లో బెస్ట్ సీఎం రేవంత్ రెడ్డి అంటూ టాలీవుడ్ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ ప్రశంసలు కురింపించారు. ఓ టీవీ ఇంటర్వ్యూలో బండ్ల మాట్లాడుతూ ఆయనది ఈరోజుకు కూడా మిడిల్ క్లాస్ మెంటాలిటీ అని చెప్పారు. ముఖ్యమంత్రిని అనే అహంభావం అస్సలు లేదని అన్నారు. ఇదివరకు ఉన్న సీఎంను కలవాలంటే ఎంత కష్టం ఉండేదో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. పదేళ్లపాటూ మంత్రులనే కలవలేదని చెప్పారు. రేవంత్ రెడ్డికి ఉన్న బ్యూటీ వాళ్ల కుటుంబమే అని కొనియాడారు. ఎవరని అయినా రేవంత్ రెడ్డి గుర్తుపెట్టుకుని పేరు పెట్టి పిలుస్తారని చెప్పారు. ఇదిలా ఉంటే బండ్ల గణేష్ నిర్మాతగా, నటుడుగా ఎంతో పేరు సంపాదించుకున్నారు. మొదట కమిడియన్ గా కెరీర్ ప్రారంభించినప్పటికీ ఆ తరవాత నిర్మాతగా ఎంట్రీ ఇచ్చారు. తీన్ మార్ సినిమాకు నిర్మాతగా చేయగా ఆ సినిమా నష్టాలను తెచ్చిపెట్టింది. అయినప్పటికీ వెనకడుగు వేయకుండా పవన్ కల్యాణ్ తో గబ్బర్ సింగ్ సినిమాను నిర్మించారు. ఈ సినిమాతోనే బండ్లకు నిర్మాతగా గుర్తింపు వచ్చింది. ఆ తరవాత చేసిన సినిమాలన్నీ ఫ్లాప్ అయినప్పటికీ సినిమాలను నిర్మిస్తున్నారు. కేవలం సినిమాలే కాకుండా బండ్ల రాజకీయాల్లోకి సైతం ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ నుండి ఆయన ఎమ్మెల్యే టికెట్ కూడా ఆశించారని అప్పట్లో వార్తలు వచ్చాయి. కానీ టికెట్ దక్కకపోయినా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ పార్టీకి సేవలందిస్తున్నారు. ఇక గతంలో చాలా సార్లు తనకు రేవంత్ రెడ్డి అంటే అభిమానం అని చెప్పగా మరోసారి ఇంటర్వ్యూలో రేవంత్ రెడ్డిపై ప్రశంసలు కురిపించారు.

# వైసీపీని వీడిన మరో నేత

**పార్టీకి జయమంగళ రాజీనామా**

**అమరావతి, నవంబర్23 (క్విక్ టుడే న్యూస్):** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత.. వైసీపీ నేతలు ఎవరిదారి వారు చూసుకుంటున్నారు. ఏపీలో పార్టీకి భవిష్యత్ లేదనే నిర్ణయానికి వస్తున్న పార్టీ నేతలు పక్క చూపులు చూస్తున్నారు. ఇప్పటికే చాలా మంది ముఖ్య నేతలు వైసీపీని వీడగా.. మరికొందరు అదే ఆలోచనలో ఉన్నారు. ఇక కొందరు నేతలైతే అసలు పార్టీలో ఉన్నారో, లేదో కూడా తెలియడం లేదు. పార్టీతో అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే కీలక నేతలు వైసీపీకి రాజీనామాలు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరికొంతమంది కూడా రాజీనామాల బాట పట్టనున్నట్లు సమాచారం. తాజాగా జయ మంగళ వెంకటరమణ శనివారం రాజీనామా చేశారు. గత కొంత కాలంగా వైసీపీపై, పార్టీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి వైఖరీని బాహాటంగానే నేతలు విమర్శిస్తున్నారు. ఎమ్మెల్సీ పదవికి జయ మంగళ వెంకటరమణ రాజీనామా చేశారు. మండలి ఛైర్మన్‌కు జయమంగళ వెంకటరమణ రాజీనామా లేఖ పంపించారు. అయితే భవిష్యత్తు ప్రణాళికపై తన అనుచరులతో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. కూటమి పారీల్లోకి వెళ్తారని ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై ఆయన నుంచి స్పష్టత రావాల్సి ఉంది. ఇలా ఎందరో నేతలు ఎన్నికల తర్వాత వైసీపీకి దూరంగా ఉంటున్నారు. ఈ పరిస్థితి బట్టి చూస్తే వైసీపీ దుకాణం త్వరలోనే బంద్ అవడం ఖాయం అని పొలిటికల్ సర్కిల్‌లో టాక్ నడుస్తోంది.

# అత్యంత ధనవంతుడిగా ఎలాన్ మస్క్

**334.3 బిలియన్ డాలర్ల నికర సంపదతో రికార్డు**

**న్యూఢిల్లీ, నవంబర్23:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సంపద పెరిగింది. 334.3 బిలియన్ డాలర్ల నికర సంపదతో అత్యంత ధనవంతుడిగా రికార్డులకెక్కారు. టెస్లా షేర్లు పెరుగుదల నేపథ్యంలో ఆయన ఆదాయం మరింత పెరిగింది. ఫోర్బ్స్ ప్రకారం.. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఆయన విజయంతో మస్క్ షేర్లు పుంజుకున్నాయి. యూఎస్ ఎన్నికల తర్వాత టెస్లా షేర్లు ఏకంగా 40శాతం వరకు పెరిగాయి. కంపెనీ స్టాక్స్ శుకవారం 3.8శాతం లాభంతో 352.56 డాలర్ల వద్ద ముగిసింది. గత మూడేళ్లలో ఇంత స్థాయికి పెరగడం ఇదే తొలిసారి. స్టాక్స్ పెరుగుదల నేపథ్యంలో మస్క్ సంపద 7 బిలియన్లు పెరుగుదల నమోదైంది. కొత్తగా అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్‌తో ఎలాన్ మస్క్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఈ క్రమంలో పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంచింది. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌కు మద్దతుగా ఎలాన్ మస్క్ ప్రచారం నిర్వహించారు. ఆయనకు 100 మిలియన్ డాలర్స్‌ని విరాళంగా అందించారు. అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక ట్రంప్.. మస్క్‌ని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (%ఖా+జు%) చీఫ్‌గా నియమించారు. భారతీయ వ్యాపారవేత్త వివేక్ రామస్వామితో కలిసి ఈ హోదాలో పని చేయనున్నారు. ప్రస్తుతం ఫోర్బ్స్ కుబేరుల జాబితాలో 235.3 బిలియన్లతో ఒరాకిల్ చైర్మన్ లారీ ఎల్లిసన్ రెండోస్థానంలో ఉన్నారు. ఎల్లిసన్ కంటే 80 బిలియన్ల సంపదతో కుబేరుల జాబితాలో మస్క్ నెంబర్ వన్‌గా నిలిచారు. మస్క్ సంపదలో ఎక్కువ సంపద టెస్లా నుంచే వస్తున్నది. అయితే, చారిత్రాత్మకంగా ఆదాయం పెరిగినా.. టెస్లా షేర్లు 2021 చివరి మాసం తర్వాత ఆల్‌టైమ్ హై నుంచి 14శాతం వరకు తగ్గాయి.

# ఏపీలో గిరిపుత్రులకు గుడ్ న్యూస్

**గిరిశిఖర గ్రామాల్లో వైద్య సదుపాయాల పై ముందడుగు**

**గ్రామాల్లోనే ఆసుపత్రులు ఏర్పాటు నిర్ణయం**

**అమరావతి, నవంబర్23 (క్విక్ టుడే న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా ఏజెన్సీలోని గిరిశిఖర ప్రాంతాల్లో నివాసముంటున్న గిరిజనుల సమస్యలపై ఏపి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. దశాబ్దాలుగా కనీస మౌలిక సదుపాయాలైన విద్య, వైద్యం, త్రాగునీరు సదుపాయాలు లేక నానా అవస్థలు పడుతూ జీవనం సాగిస్తూ వస్తున్న గిరిజనుల సమస్యలకు చెక్ పెట్టేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. అందులో ప్రధానంగా వైద్య సదుపాయాల పై ముందడుగు వేసింది. ఇప్పటివరకు గిరిశిఖర గ్రామాల్లో ఏ చిన్నపాటి అనారోగ్య సమస్య తలెత్తినా వైద్యసేవలకు డోలి మోతలు తప్పేవి కావు. వైద్య సేవల కోసం కిలోమీటర్ల కొద్దీ డోలిమోతతో కొండపై నుండి కిందకు దిగి మైదాన ప్రాంతంలో ఉన్న ఆసుపత్రికి తరలించాల్సిన పరిస్థితి. ఇక గర్భిణీ మహిళల పరిస్థితి మరింత దయనీయం. పురిటి నొప్పులతోనే కుటుంబసభ్యుల సహకారంతో డోలిమోతలతో గంటల తరబడి ప్రయాణించి ఆసుపత్రికి చేర్చాల్సిన హృదయ విధార ఘటనలు నిత్యం కనిపిస్తుంటాయి. అనేకమంది గర్భిణీ మహిళలు, వృద్ధులు అనారోగ్యంతో గిరి శిఖర ప్రాంతం నుండి మైదాన ప్రాంతంకు డోలిలో ప్రయాణించే క్రమంలోనే సకాలంలో వైద్యం అందక ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. నిత్యం గిరిజనులు ఎదుర్కొంటున్న ఈ కష్టాల పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారు.

RNI NO : TELTEL/2023/86487
# క్విక్ టుడే
CINEMA
QUICK TODAY
quicktodaynews.com
ఆదివారం 24 నవంబర్ 2024





## పుష్ప-2 నుంచి మరో సాంగ్ నేడు విడుదల

మరికొన్ని రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా పుష్ప 2 సందడి మొదలు కానున్న విషయం తెలిసిందే. ఇప్పటికే మూవీ నుంచి ట్రైలర్‌తో పాటు పాటలు విడుదల చేయగా.. రికార్డు వ్యూస్‌తో దూసుకుపోతున్నాయి. ఇదిలావుంటే మూవీ నుంచి ఐటం సాంగ్‌ను విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. కిస్సిక్ అంటూ ఈ సాంగ్ రాబోతుండగా.. సుకుమార్, అల్లు అర్జున్ కాంబోలో వచ్చిన ఆ అంటే అమలాపురం, రింగ రింగా, ఊ అంటావా మావ సాంగ్‌లను మించి ఈ పాట ఉండబోతున్నట్లు తెలుస్తుంది. తాజాగా ఈ పాటకు సంబంధించిన ప్రోమోను మేకర్స్ విడుదల చేశారు. ఫుల్ సాంగ్‌ను నవంబర్ 24న విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ తెలిపింది.



## రాజకీయాల్లోనూ స్టార్ పవన్

### రానా షోలో నాని హాట్ కామెంట్స్

జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై  నటుడు నాని ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో పవన్‌కు మద్దతుగా నిలిచిన హీరోల్లో నాని (ఔజీనితి) ఒకరు. ఆయనకు మద్దతుగా పోస్ట్ పెట్టి తన అభిమానాన్ని చాటుకున్నారు. తాజాగా పవన్ గురించి రానా దగ్గుబాటి షోలో మాట్లాడారు. పవన్ సినిమాల్లోనే కాదు రాజకీయాల్లోనూ పవర్ స్టారే (ఖన్గీ÷తిబితిఇజీ ÷ఔనీలిసబబిజీస) అని అన్నారు.  'సినిమాల్లో పవన్ కల్యాణ్ స్టార్‌గా ఎలా ఎదిగారో తెలిసిందే. అయితే రాజకీయాల్లోనూ ఆయన అదే స్థాయిలో  ఎదిగారు. అక్కడ కూడా పవర్‌స్టార్ అని నిరూపించుకున్నారు. ఎంతోమందికి స్ఫూర్తినిచ్చారు' అని నాని అన్నారు. కామెంట్స్‌పై రానా స్పందిస్తూ.. పవన్ చాలా కష్టపడి ఈ స్థాయికి వచ్చారు. ఆయన నిజంగానే సూపర్‌స్టార్ అని రానా అన్నారు. రాజకీయాలు కూడా సినిమాల్లాగే ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నానితోపాటు ప్రియాంక అరుల్ మోహన్ కూడా పాల్గొన్నారు. రానా  ప్రశ్నలకు ఆసక్తికర సమాధానాలిచ్చారు. ఈ షో తొలి ఎపిసోడ్‌ను గోవాలో జరుగుతోన్న 55వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫీ)లో ప్రత్యేకంగా ప్రదర్శించారు. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా 'ది రానా దగ్గుబాటి షో' పేరుతో ఓ టాక్ షో స్ట్రీమింగ్  కానుంది.

## నాగచైతన్య కొత్త సినిమా అనౌన్స్




స్టార్ హీరో అక్కినేని నాగచైతన్య కొత్త సినిమాను అనౌన్స్ చేశాడు. సాయి ధరమ్ తేజ్‌కి విరుపాక్ష లాంటి బ్లాక్ బస్టర్‌ను అందించిన దర్శకుడు కార్తీక్ వర్మ దర్శకత్వంలో చైతూ సినిమా చేయబోతున్నాడు.  నాగ చైతన్య పుట్టినరోజు కానుకగా శనివారం ఈ ప్రాజెక్ట్‌ను ఆఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. ఈ సందర్భంగా ఫస్ట్‌లుక్‌ని విడుదల చేశారు. ఎన్‌సీ24 అనే వర్కింగ్ టైటిల్‌తో వస్తున్న ఈ చిత్రం సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ సినిమాలో కథానాయికగా పూజా హెగ్డేను తీసుకోబోతున్నారని టాక్ నడుస్తుంది. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌లపై బోగవల్లి ప్రసాద్‌తో పాటు సుకుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మరోవైపు గతేడాది కస్టడీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చైతూ భారీ డిజాస్టర్‌ను అందుకున్నాడు. ఇక ప్రస్తుతం అతడి ఆశలన్ని తండేల్ చిత్రంపైనే ఉన్నాయి.

## పుష్ప-2 టిక్కెట్ ఇస్తామంటున్న బ్లింక్ ఇట్

### గ్రాసరీలు కొంటే ఓచర్ ఉచితమని ప్రకటన




ప్రముఖ ఈ కామర్స్ సంస్థ బ్లింక్ ఇట్ తమ వినియోగదారులకు బంఫర్ ఆఫర్ ప్రకటించింది. తమ యాప్‌లో గ్రాసరీలు ఆర్డర్ చేసుకున్నవారికి అల్లు అర్జున్ నటిస్తున్న పుష్ప 2 టికెట్ ఫ్రీగా ఇవ్వబోతున్నట్లు ప్రకటించింది. పాన్ ఇండియా మోస్ట్ అవైటెడ్ చిత్రం పుష్ప 2 డిసెంబర్ 5 ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. మరో 12 రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా పుష్ప 2 సందడి మొదలు కానుండటంతో ఇప్పటి నుంచే టికెట్ల కోసం ఎగబడుతున్నారు అభిమానులు. ఓవర్సీస్ అడ్వాన్స్ బుకింగ్స్ ఇప్పటికే మొదలుకాగా.. ఇండియాలో ఎప్పుడు బుకింగ్స్ స్టార్ట్ అవుతాయా అని మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.అయితే దేశవ్యాప్తంగా పుష్ప 2 సినిమాకి ఉన్న క్రేజ్‌ని వాడుకోవాలి అనుకున్న ప్రముఖ ఈ కామర్స్ సంస్థ బ్లింక్ ఇట్ తమ వినియోగదారులకు బంఫర్ ఆఫర్ ప్రకటించింది. తమ యాప్‌లో కిరాణా సమాన్లు కొనుకున్నవారికి పుష్ప 2 టికెట్ వోచర్ ఇవ్వబోతున్నట్లు ప్రకటించింది. అయితే రూ.999 కంటే ఎక్కువ ఆర్డర్ చేస్తేనే ఈ ఆఫర్ వర్తిస్తుందని తెలిపింది. ఈ ఆఫర్ నవంబర్ 23 నుంచి నవంబర్ 29 వరకు ఉంటుందని ప్రకటించింది.

## నటనలో అర్ధశతాబ్దం పూర్తి చేసుకున్న మోహన్ బాబు

### తొలినాళ్లలో ఒక్కపూట భోజనం కరువే అని భావోద్వేగం

మంచు మోహన్‌బాబు  నటనా ప్రయాణంలో 50వ వసంతంలోకి అడుగు పెట్టారు. 50 ఏళ్ల సినీ ప్రయాణాన్ని పురస్కరించుకుని వచ్చే ఏడాది నవంబరు 22 వరకూ ప్రతినెలా ఓ వేడుకని నిర్వహించనున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. అందులో మోహన్‌బాబు మాట్లాడుతూ భావోద్వేగంగా మాట్లాడారు. 'నా తల్లిదండ్రులు ఆశీస్సులు, నటనలో నాకు జన్మనిచ్చిన దాసరి నారాయణరావుగారి దీవెనలు నాపై ఎప్పుడూ ఉంటాయి. సీనియర్ ఎన్టీఆర్, ఏయన్నార్, కృష్ణ, శోభన్‌బాబు ఎప్పుడూ నన్ను వారి సొంత తమ్ముడిలా భావించారు. అన్నిటికంటే ముఖ్యంగా అభిమానుల ప్రేమాభిమానాలే నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చాయి. 1975 మార్చి వరకు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నాను. భోజనం కూడా దొరక్క ఎన్నో రోజులు ఇబ్బందులు పడ్డాను. నేడు మీ అందరితో (మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్) కలిసి భోజనం చేయాలని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయమని విష్ణుని అడిగాను. 'మా' అధ్యక్షుడిగా విష్ణు ఎలా పనిచేస్తున్నారో ఎప్పటికప్పుడు తెలుసుకుంటూనే ఉన్నాను. 'మా' బిల్డింగ్ ఆలస్యం అవుతుందేమో కానీ విష్ణు చెప్పిన మాటను కచ్చితంగా నెరవేరుస్తాడు. దేశమే గర్వించదగ్గ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నారు' అన్నారు. కులం కూడు పెట్టదని పెద్దలు చెబుతారు. నా కులం వాళ్లే నా సినిమా చూడమంటే ఒక్కడు చూడడు. నాకు అందరూ సమానమే. కులమతాలతో సంబంధం లేదు. అన్ని కులాలు ఒక్కటే. అందరూ నన్ను ఆశీర్వదించాలి. ఎన్నో మంచి పనులు చేశాను. వాటిని వేదికలపై చెప్పడం నాకు నచ్చదు. చనిపోయిన నటుడి భార్యకు ఉద్యోగం ఇప్పించాను. వాళ్ల పిల్లల్ని చదివించాను. ఆ పిల్లలు కూడా హీరోలు అయ్యారని విని సంతోషించాను. ఎంతో మంది పిల్లల్ని నేను చదివించాను. ఇలాంటి మంచి పనులు ఎప్పుడూ చేస్తూనే ఉంటాను. నా సినిమాల్లోనూ ఎంతోమందికి అవకాశాలు కల్పించాను. ఎవరికైనా చదువు విషయంలో ఇబ్బందులు ఉంటే నా యూనివర్సిటీ ఉందని మర్చిపోకండి' అన్నారు. ఇక కన్నప్ప చిత్రం గురించి చెబుతూ ఇది విష్ణు కెరీర్‌లో మైలు రాయి కావాలని కోరుకుంటున్నా' అన్నారు.





# రెహమాన్ బాటలోనే మోహిని డే విడాకులు

### రెహమాన్‌తో సంబంధంపై సర్వత్రా పుకార్లు

ఆస్కార్ అవార్డ్ గ్రహీత, ప్రముఖ సంగీత దర్శకుడు, ఏ.ఆర్ రెహమాన్ సైరా బాను దంపతులు విడాకులు తీసుకోబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే వీరిద్దరి విడాకులు ప్రకటించిన కాసేపటికే తన భర్త నుంచి విడిపోతున్నట్లు రెహమాన్ టీమ్‌లోని బాసిస్ట్ మోహిని డే వెల్లడించారు. గత కొన్నేళ్లుగా ఆమె రెహమన్ ట్రూప్‌లో కొనసాగుతున్నారు. అయితే రెహమాన్, మోహిని డే ఒకేరోజు విడాకులు ప్రకటించడంతో ఈ ఇద్దరి మధ్య సంబంధం ఉందని అందుకే విడాకులు తీసుకోబోతున్నారని వార్తలు వచ్చాయి. తాజాగా ఈ రూమర్స్‌పై మోహిని తన ఇన్‌స్టాగ్రామ్‌లో స్పందించింది. నేను విడాకులు ప్రకటించిన అనంతరం నుంచి మీ ఇంటర్వ్యూ కావాలని నాకు చాలా ఫోన్ కాల్స్ వస్తున్నాయి. అయితే వీళ్లంతా ఎందుకు ఇంటర్వ్యూ చేద్దాం అనుకుంటున్నారో నాకు తెలుసు. ఈ చెత్తకు ప్రచారమివ్వాలన్న ఆసక్తి నాకు ఏమాత్రం లేదు. ఇలాంటి రూమర్స్‌పై మాట్లాడి నా విలువైన సమయాన్ని వృథా చేసుకోలేను. దయచేసి నా వ్యక్తిగత గోప్యతను గౌరవించండి అంటూ మోహిని డే చెప్పుకొచ్చింది. మరోవైపు ఇదే విషయంపై రెహమాన్ భార్య సైరా తరఫు న్యాయవాది వందనా షా కూడా స్పందిస్తూ.. ఈ రూమర్స్‌లో ఎలాంటి నిజం లేదని క్లారిటీ ఇచ్చారు.

**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District,  Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com